క్లుప్తంగా

సీఐగా మహేందర్ బాధ్యతల స్వీకరణ



గీసుకొండ : స్థానిక సీఐగా మహేందర్ పోలీస్‌స్టేషన్ గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. తాజాగా జరిగిన బదిలీల్లో భాగంగా పోలీసు శాఖ ఆయనను సీసీఎస్ నుంచి ఇక్కడి పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసింది. ఇక్కడ పని చేసిన సీఐ బాబూలాల్ టాస్క్‌ఫోర్స్‌కు బదిలీ అయ్యారు. విధుల్లో చేరిన సందర్భంగా సీఐ మహేందర్‌ను పోలీసు అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు.

శ్రమదానం



చెన్నారావుపేట : సద్దుల బతుకమ్మను పురస్కరించుకుని వయో వృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వీధులను వృద్ధులు గురువారం శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు ఈగ సత్యనారాయణ మాట్లాడారు. సంఘం ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ములుక సాంబయ్య, సభ్యులు సిద్ధ కుమారస్వామి, కంది నారాయణరెడ్డి, వరంగంటి కుమారస్వామి, తాళ్లపెల్లి కొమ్మాలు, మల్లయ్య, మత్యం సాంబయ్య, ములుక ఐలయ్య, గట్ల కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



వర్ధన్నపేట : స్థానిక ఎస్సైగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన బిచందర్‌ను కాంగ్రెస్ నాయకులు మైస సురేశ్, మునిసిపల్ చైర్‌పర్సన్ ఆంగోతు అరుణ గురువారం శాలువాతో సన్మానించారు. తొలుత ఎస్సై బిచందర్‌కు నాయకులు పూల బొకే అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సమ్మెట సుధీర్, మంచాల రామకృష్ణ, తుమ్మల రవీందర్, అఫ్సర్, సిలివేరు శ్రీధర్, అన్వర్, బెజ్జం పాపారావు, పులి శ్రీనివాస్, చీటూరి రాజు, వెంకటనర్సు, ఆంగోతు భిక్షపతి, ఐత సుధాకర్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

జీవాంజి దీప్తికి...



పర్వతగిరి : పారాలింపిక్స్ కాంస్య పతక గ్రహీత జీవంజి దీప్తిని, ఆమె తల్లి దండ్రులు ధనలక్ష్మి–యాదగిరిలను తహసీల్దార్ వెంకటస్వామి మండలంలోని కల్లెడలో వారి నివాసంలో గురువారం సన్మానించారు. తొలుత దీప్తికి, ఆమె తల్లిదండ్రులకు పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వెంకటస్వామి మాట్లాడారు. దీప్తి మరింత ఉత్తమ ప్రతిభ చాటి మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. దీప్తి స్ఫూర్తితో యువత క్రీడల్లో రాణించాలని కోరారు.


గుండెపోటుతో కార్మికుడి మృతి



శివకుమార్ (ఫైల్)

దుగ్గొండి : గుండెపోటుతో కార్మికుడు మృతి చెందిన ఘటన మండలంలోని నాచినపల్లిలో గురువారం చోటు చేసుకుంది. వివరాలిలా.. నాచినపల్లికి చెందిన వడ్డెపల్లి శివకుమార్ (50) నర్సంపేటలో కాసం షాపింగ్ మాల్‌లో కార్మికుడిగా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కాగా బుధవారం రాత్రి 9 గంటలకు పని ముగించుకుని ఇంటికి బయల్దేరాక గుండపోటుకు గురయ్యాడు. ఆస్పత్రికి తీసుకెళ్లగా కాసేపటికే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులున్నారు. శివకుమార్ మృతితో గ్రామంలో విషాదం నెలకొంది. బాధిత కుటుంబం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతున్న రైతు..



మల్లయ్య (ఫైల్)

చెన్నారావుపేట : రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రైతుల మృతి చెందిన ఘటన గురువారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, పోలీసుల కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన మండల మల్లయ్య (66) ఈనెల 8న సైకిల్‌పై ఇంటికి వస్తుండగా జల్లికి చెందిన మహ్మద్ రబ్బానీ నడుపుతున్న బైక్ వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన మల్లయ్యను వరంగల్‌లోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చేర్పగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. మల్లయ్య మృతితో విషాదం నెలకొంది. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలున్నారు. మృతుడి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నర్సంపేట : బతుకమ్మలతో అంగడి మైదానానికి వెళ్తున్న మహిళలు



నర్సంపేట : బతుకమ్మ ఆడుతున్న మహిళలు



నెక్కొండ : బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ఘనంగా బతుకమ్మ వేడుకలు

తీరొక్క పూలతో అలంకరించిన బతుకమ్మలు పుట్టింటికి వచ్చిన ఆడబిడ్డల చేతుల్లో అమరిపోయాయి. జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట, ఖానాపురం, నల్లబెల్లి, నెక్కొండ, దుగ్గొండి, సంగెం, గీసుకొండ, రాయపర్తి, పర్వతగిరి, తదితర మండలాలవ్యాప్తంగా ఎనిమిది రోజులపాటు బతుకమ్మ జరుపుకున్న మహిళలు గురువారం చివరి రోజు సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఇళ్లలో బతుకమ్మలను అందంగా పేర్చి ఆట స్థలాల్లో ఆడిపాడారు. చెరువుల్లో నిమజ్జనం చేశారు. అధికారులు ఏర్పాట్లు చేయగా ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పర్యవేక్షించారు. పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

-సాక్షి నెట్‌వర్క్



నర్సంపేట రూరల్ : బతుకమ్మలతో వస్తున్న మహిళలు



నల్లబెల్లి : బతుకమ్మ తీసుకొస్తున్న పెద్ది స్వప్న, మహిళలు



సంగెం : ఎడ్లబండిపై బతుకమ్మను తీసుకొస్తున్న రైతు, మహిళలు



గీసుకొండ : మచ్చాపురంలో బతుకమ్మలతో వస్తున్న మహిళలు



వర్ధన్నపేటలో..



రాయపర్తి : బంధనపల్లిలో..



పర్వతగిరి : బతుకమ్మలతో వస్తున్న మహిళలు



చెన్నారావుపేట: పాపయ్యపేటలో బతుకమ్మను పేరుస్తున్న మహిళలు



ఖానాపురం : బతుకమ్మ ఆడుతున్న మహిళలు



నర్సంపేట రూరల్ : బతుకమ్మలతో చిన్నారులు



రాయపర్తి : గన్నారంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



చెన్నారావుపేట : బతుకమ్మ ఆడుతున్న మహిళలు



దుగ్గొండి : గిర్నిబావిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



నల్లబెల్లి : బతుకమ్మ ఆడుతున్న మహిళలు



చెన్నారావుపేట : బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న మహిళలు



నెక్కొండ : సాయిరెడ్డిపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



సంగెం : తిమ్మాపూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు



బహుమతి అందుకుంటున్న సరస్వతి

దుగ్గొండి : మండలంలోని నాచినపల్లిలో బతుకమ్మ పోటీలు నిర్వహించి ఉత్తమ బతుకమ్మలు తయారు చేసిన మహిళలకు ఎంపీఓ శ్రీధర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి ఆనంద్, ట్రాన్స్‌కో లైన్ ఇన్‌స్పెక్టర్ అజీమ్ పాషా బహుమతులు అందించారు. ప్రథమ బహుమతిని నల్లోరి సరస్వతి, ద్వితీయ బహుమతిని నల్ల నిర్మల, తృతీయ బహుమతిని పుచ్చకాయల పరమేశ్వరి గెల్చుకున్నారు.

రైతన్నలు.. తస్మాత్ జాగ్రత్త..

● రసాయనాల పిచికారీలో నిర్లక్ష్యంతో నష్టం

వర్ధన్నపేట : రైతులు, వ్యవసాయ కూలీలు ఎక్కువ సమయం పంట పొలాల్లో గడుపుతుండడం పరిపాటి. దుక్కి దున్ని విత్తనాలు నాటినప్పటి నుంచి పంట చేతికొచ్చే వరకు రైతుల కష్టాలు తెలిసిందే. పంటను చీడపీడల నుంచి రక్షించేందుకు క్రిమిసంహారక రసాయనాలు పిచికారీ చేయడం సహజం. కాగా పిచికారీ చేసే సమయంలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో కొందరు రైతులు ఆస్పత్రుల పాలవుతున్న దుస్థితి కనపడుతోంది.

జాగ్రత్తలు తప్పనిసరి

మండలంలో వరి, పత్తి ప్రధాన పంటలు. మండల వ్యాప్తంగా సుమారు 30 వేల ఎకరాలకుపైగా పత్తి, వరి పంట సాగు చేస్తున్నారు. ప్రస్తుతం పత్తి పూత, కాయ దశలో ఉండగా వరి పొట్ట దశలో ఉంది. ఈ దశలో పంటలను చీడపీడలు ఆశించకుండా రైతులు శ్రమిస్తున్నారు. పూత రాలకుండా, కాయ ఆరోగ్యంగా పెరిగేలా క్రిమిసంహారక, రసాయన మందులు పిచికారీ చేస్తున్నారు. ప్రస్తుతం పత్తి మొక్కలు ఏపుగా పెరిగి 5–6 అడుగుల సైజులో దర్శనమిస్తున్నాయి. ఈ దశలో రైతులు పురుగుల మందు పిచికారీ చేసే క్రమంలో జాగ్రత్తలు తీసుకోవాలి.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవే..

పత్తి మొక్కలు ఏపుగా పెరుగుతున్న క్రమంలో మందు పిచికారీ చేసే సమయంలో రైతుల ముక్కు, నోటిలోకి విషవాయువు గాలి రూపంలో వెళ్లే అవకాశం ఉంది. రైతులు తప్పనిసరిగా మాస్కు లేదా హెల్మెట్ ధరించాలి. లేదంటే ముఖానికి గుడ్డ చుట్టుకోవాలి. చేతికి గ్లౌజులు తొడగాలి. చర్మంపై రసాయనాలు పడకుండా బట్టలు ధరించాలి. రైతులు తంబాకు, పాన్ మసాల, జర్దా లాంటివి తీసుకోకూడదు. నీటిలో మందు కలిపే సమయంలో చేతులకు గ్లౌజులు తొడగడంతోపాటు కర్రతో కలపాలి. ఆ సమయంలో నోట్లో ఎలాంటి పదార్థాలు వేసుకోవద్దు. భోజన సమయంలో చేతులను సబ్బుతో శుభ్రపర్చుకోవడం తప్పనిసరి. గాలికి ఎదురుగా పిచికారీ చేస్తే శరీరం రసాయనాలతో తడిచే ప్రమాదం ఉంది. కాబట్టి గాలికి ఎదురుగా పిచికారీ చేయొద్దు.



రైతులకు అవగాహన కల్పిస్తున్నాం

రసాయనాల పిచికారీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. క్రిమిసంహారక మందు డబ్బాలపై ఎరుపు, పసుపు, నీలం, ఆకుపచ్చ గుర్తులు మందుల ప్రభావాన్ని సూచిస్తాయి. వాటిని వాడేటప్పుడు తప్పకుండా వైద్యులు, వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు పాటించాలి.

-మౌనిక, ఏఈఓ, వర్ధన్నపేట

జాగ్రత్తలు తప్పనిసరి

క్రిమిసంహారక మందులు పిచికారీలో జాగ్రత్తలు తప్పనిసరి. శరీరాన్ని పూర్తిగా బట్టతో కప్పి ఉంచాలి. ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా ప్రాణాలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంది. పిచికారీ చేసే క్రమంలో సరైన జాగ్రత్తలు తీసుకోక పలువురు రైతులు అస్వస్థతకు గురై ఆస్పత్రికి వచ్చిన ఘటనలున్నాయి.

-డాక్టర్ భరత్, ప్రభుత్వ వైద్యశాల, వర్ధన్నపేట

అటెన్షన్ ప్లీజ్



బాబోయ్.. రోడ్డు పక్కనే బావి

మండలంలోని సంగెం నుంచి గవిచర్లకు వెళ్లే దారిలో రోడ్డును ఆనుకుని ఉన్న వ్యవసాయ బావితో ప్రమాదం పొంచి ఉంది. గతంలో రోడ్డుకు కాస్త దూరంగా ఉండగా ఇటీవల చేపట్టిన రోడ్డు వెడల్పు పనులతో రోడ్డు బావి అంచునకు చొచ్చుకుపోయి బెంబేలెత్తిస్తోంది. ఈ రోడ్డు వెంట వెళ్లే వాహనదారులు ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా ప్రమాదం బారిన పడే అవకాశం ఉంది. బావికి రక్షణ గోడ ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. - సంగెం

ప్రశ్నించాల్సిన అధికారి పేరు :
అభిరామ్, ఏఈ, పీఆర్
ఫోన్‌నంబర్ : 8555951474

వేడుకగా శరన్నవరాత్రి ఉత్సవాలు



నర్సంపేట: పూజ చేస్తున్న కౌన్సిలర్, తదితరులు



సంగెం : అమ్మవారికి పూజ చేస్తున్న భక్తులు

నర్సంపేట : నర్సంపేట నియోజకవర్గవ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం కొనసాగాయి. నర్సంపేటలోని పదో వార్డులోని పోచమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారికి వేద పండితులు నిశాంత్ శర్మ, కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్, పోచమ్మతల్లి మహిళ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాగిశెట్టి ప్రణీత, దాసి స్వప్న, రావిళ్ల పద్మజ ప్రభాకర్, తాళ్లపల్లి కల్యాణి, మామిడాల యాదమ్మ, మామిడాల కవిత, బండి మాధవి, రమాదేవి, కొలిమెర్ల రాధిక, వలుస శారద, కోలా పద్మ, పోతులూరి విజయలక్ష్మి, బిట్ల రమ్యశ్రీ, వేముల సునీత, పాముసూరి స్వరూప, రాళ్లబండి సరోజన, సూత్రపు సరిత, రావుల స్వరూప, పోశాల కవిత, ద్యాగల ప్రియాంక, దేశిని సంఘవి, మామిడాల సరోజన, జోట్టి నాగరాజు, ఇప్ప గణేష్, తదితరులు పాల్గొన్నారు.

సంగెం : మండలంలోని ఎల్గూర్‌రంగంపేటలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. అమ్మవారి విగ్రహాన్ని రూ.10 వేల విలువైన నోట్లతో అలంకరించారు. పూజల్లో బోనాల శ్రీనివాస్, దిలీప్, దీపక్, రమేష్, శాబోతు శ్రీనివాస్, పాలబోయిన రాకేష్, బోనాల పవన్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

‘ఫోరం’ ప్రధాన కార్యదర్శిగా రాజీరు



చెన్నారావుపేట : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన కొడగాని రాజీరును ఎంపిక చేసినట్టు రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు జ్యోతిరెడ్డి తెలిపారు. ఈ మేరకు శ్రీనివాస్, జ్యోతిరెడ్డి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో రాజీరు విలేకరులతో మాట్లాడారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం పాటుపడతానని చెప్పారు. మండలంలో ఫోరం బలోపేతానికి చొరవ తీసుకుంటానని తెలిపారు.

బతుకమ్మ విగ్రహావిష్కరణ



రాయపర్తి : మండలంలోని గన్నారంలో ప్రముఖ వైద్యుడు డాక్టర్ జన్నపురెడ్డి శ్రీరాంరెడ్డి తన సొంత డబ్బుతో సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన బతుకమ్మ విగ్రహాన్ని గురువారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. తాను హైదరాబాద్‌లో వైద్యుడిగా స్థిరపడినప్పటికీ స్వగ్రామంపై ఉన్న మమకారంతో సొంత డబ్బుతో బతుకమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కొన్నేళ్లుగా గ్రామంలో సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో మండల రాజు, నందనబోయిన సాంబశివ, అల్లాడి కరుణాకర్, కల్మికొండ బొంద్యాలు, ఉల్లెంగుల సుధాకర్, బెల్లి పెద్దాపురం, నందనబోయిన రాజు, నందనబోయిన ప్రవీణ్, రాజిరెడ్డి, కుక్కల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.